# స్థానిక సమస్యలపై నిరంతర పోరాటం

హుజూర్ నగర్ ఆగస్టు 29 (వాయిస్ టుడే): గ్రామాలలో పేరుకుపోయిన మౌలిక సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు దుగ్గి. బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన. హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం హుజూర్ నగర్ మండల పరిధిలోని అంజలిపురం గ్రామంలో సిపిఎం ప్రజా పోరు బాటలో భాగంగా గ్రామ వార్డులలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ వార్డులలో ప్రజల మౌలిక సమస్యలు ప్రభుత్వం ఇస్తామన్న ఆరు గ్యారెంటీ ల గురించి మా ఈ సర్వేలో మా దృష్టికి అనేక సమస్యలు వచ్చాయి అని ఇందిరమ్మ ఇల్లు లేక ఇండ్లకు పట్టాలు కట్టుకొని ఉంటున్నారు మరికొందరు ఉండలేక కిరాయిలకు ఉండి కిరాయిలు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు అట్లాగే వార్డులలో కరెంటు పోల్స్ లేక వీధులలో లైట్లు లేక చీకటి పడగానే బిక్కు బిక్కు మంటూ ఉంటున్నామని అన్నారు అట్లాగే కొన్నిచోట్ల సిసి రోడ్లు ఉన్నాయి కానీ డ్రైనేజీ లేక వర్షం వచ్చినప్పుడు వర్షపు నీరు ఇండ్లలోకి చేరుతున్నాయని అన్నారు ఇంటి చుట్టూ కంపచెట్లతో భయంకరంగా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు ఈ సమస్యలు అధికారుల పరిధిలోనే పరిష్కారమయ్యే సమస్యలు వాటిని పరిష్కరించండి ముఖ్యమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు గ్రామాలలో స్థలం ఉండి ఇండ్లు కట్టుకునే వారికి కేంద్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసింది రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పింది కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ఇంటి నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా 1, 2 మినహా మిగతా వాగ్దానాలు ఏ ఒక్కటి కూడా అమలు




కాలేదని అన్నారు రేషన్ కార్డులు కూడా ఇంకా కొంతమందికి రాలేదని అన్నారు వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద జాబు కార్డు ఉండి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఆత్మీయ భరోసా ఇవ్వాలి నిరుద్యోగులకు రాజు యువ వికాసం పథకాన్ని వెంటనే అమలు చేయాలి అంజలి పురం గ్రామంలో రేషన్ షాపు సమస్య దృష్టిలో పెట్టుకోవాలని ప్రత్యేక రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని గ్రామాలలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది అలాగే కోతుల బెడద సైతం ఉంది బడికి వెళ్లే పిల్లలపై వృద్ధులపై దాడి చేస్తున్నాయి ఈ బెడద నుండి ప్రజలను రక్షించాలని అన్నారు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి ప్రభుత్వాన్ని కోరినారు ఈ కార్యక్రమంలో కొప్పుల. నాగమ్మ షేక్ .ఖాసిం షేక్ .సైదా తేనె .సీతారాములు జిట్టేబోయిన. అరవిందు పట్టేటి. భాగ్యమ్మ త్రివేణి సైదమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనాల ఏర్పాట్ల పరిశీలన

### అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ

నాగార్జునసాగర్ ఆగస్టు 29బీ గణేష్ నిమజ్జనాల ఏర్పాట్లను శుక్రవారం నాగార్జునసాగర్ సమ్మక్క సారక్క సమీపంలో ఉన్న పుష్కర ఘాట్ వద్ద గణేష్ నిమజ్జనాల ఏర్పాట్లను నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ, మిర్యాలగూడ డి.ఎస్.పి,రాజశేఖర్ రాజు, పెద్దవూర,తాసిల్దార్,రఘు,లతో పరిశీలించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని,అన్నారు,గణేష్ నిమర్జనాలకు వచ్చిన విగ్రహాలకు,ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా,క్రేన్ సదుపాయం,విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు,ఈ నిమజ్జన కార్యక్రమంలో అన్ని శాఖల సమన్వయంతో గణేష్ నిమర్జనాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు,వీరి వెంట నందికొండ మున్సిపల్ కమిషనర్,వేణు, నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్,శ్రీను నాయక్,సాగర్ ఎస్ఐ ముత్తయ్య,పెద్దవూర ఎస్ఐ ప్రసాద్,తదితరులు ఉన్నారు,



## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### గణేష్ ఊరేగింపు సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యత వహించాలి

### నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య

నాగార్జునసాగర్ ఆగస్టు 29 : నాగార్జునసాగర్ పట్టణ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపారు,శుక్రవారం నాగార్జునసాగర్ పైలన్ కాలనీ,హిల్ కాలనీ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో పట్టణ ఎస్ఐ సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను పట్టణ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు, గణేష్ని విగ్రహాలను ఊరేగింపు సమయంలో ట్రాఫిక్కు అంతరాయం లేకుండా నిర్వహించుకోవాలి. ఊరేగింపు సమయంలో డీజే లకు అనుమతి లేదు,వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులే బాధ్యత వహించాలి,గణేష్ మండపాల వద్ద ఎవరైనా తెలియని వారు అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి అని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవాలి,నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



హుజూర్ నగర్ ఆగస్టు 29 ( వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా హాకీ మాంత్రికిడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచారు. హాకి క్రీడలో తన క్రీడా నైపుణ్యంతో దేశానికి ఒలంపిక్స్ లో బంగారు పతకాలను సాధించి దేశ కీర్తిని ప్రపంచమంత వ్యాప్తింపజేశారని ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు అన్నారు. విద్యార్థులు కూడా తమ నైపుణ్యాలతో కీర్తి ప్రతిష్టలు సాధించాలని అన్నారు. అనంతరం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్, ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, ప్రైమరీ ఇంచార్జ్ నాగ కన్య, పి పి టి ఇంచార్జ్ సంధ్య, కవిత, పీఈటీలు నవీన్ కుమార్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక జన్మదిన వేడుకలు జరుపుకున్న ప్రభుత్వ పెన్షనర్లు



హుజూర్ నగర్ ఆగస్టు29 (వాయిస్ టుడే ప్రతినిధి ): ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలు వచ్చే నెలలో కొన్ని పరిష్కారానికి నోచుకునే అవకాశం ఉందని పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో శుక్రవారం ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వం మధ్య పెరిగిన దూరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గమనంలోకి తీసుకొని వచ్చే నెల రెండో తారీఖున ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపటానికి ముందుకు వచ్చారని అన్నారు. ముఖ్యంగా సెప్టెంబర్ మాసంలో హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కారానికి నోచుకునే అవకాశం ఉందన్నారు. కాగా సమాజంలో పెన్షనర్లకు మునుపటికంటే గౌరవం పెరిగింది అన్నారు. సామాజిక సమస్యలను పరిష్కరించటానికి పెన్షనర్లు కూడా అనేక కార్యక్రమాలు చేపడుతుండటం ఇందుకు కారణం అన్నారు. నిర్మల్ జిల్లాలో బాల్య వివాహాలను రూపుమాపటానికి పెన్షనర్ల సంఘం నిరక్షరాశులను చైతన్యవంతం చేసే కార్యక్రమం చేపట్టిందన్నారు. పెన్షనర్ల సంఘం పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. ఆర్థిక భారం లేని ఉద్యోగుల న్యాయమైన కోర్కెల పరిష్కారానికి ముఖ్యమంత్రి సుముకుత వ్యక్తం చేసినట్లు తెలిపారు. పాత పెన్షన్ విధానం కొనసాగించటానికి పెన్షనర్ల సంఘం కృషి చేస్తుందన్నారు. జన్మదిన వేడుకల వల్ల పెన్షనర్లలో సంతోషం వెల్లి విరుస్తుందని వెల్లడించారు. హుజూర్నగర్ డివిజన్ సీనియర్ సిటిజెన్ల ప్రధాన కార్యదర్శి ధర్మోరి వెంకటేశ్వర్లను సన్మాన పత్రం, శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో వృద్ధుల సమస్యలను పరిష్కరించడంలో పలువురి ప్రశంసలు అందుకున్నందుకుగాను ఆయనను పెన్షనర్ల సంఘం ఘనంగా సత్కరించింది. అలాగే ఆగస్టు మాసంలో జన్మించిన వారందరికీ సంఘం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించింది.సమావేశానికి మండల సంఘం అధ్యక్షులు చెన్న సోమయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో పెన్షనర్ల సంఘం నాయకులు బొల్లు రాంబాబు, అంకతి అప్పయ్య, కొప్పుల వీరారెడ్డి, దేవన్న ఎం ఎస్ ఎన్ రాజు, పారుపల్లి చంద్రశేఖర్, కెవిఎన్ మూర్తి, ధర్మారి వెంకటేశ్వర్లు, ముక్కా మధు, తాటి ప్రభాకర్ రెడ్డి, విజయ మేరీ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన యువతేజాలు




బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను యువతేజాలు గోకుల్, ఆదిత్య, చింటూ, నితీష్, నాగేశ్వర రావులు కలిసి పుష్పగుచ్ఛాలిచ్చి శాలు వాతో సత్కరించారు.ఖమ్మం రిక్కా బజారుకు చెందిన వీరు ఎంపీ రవిచంద్రను గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.రిక్కాబజారులో తాము ఏర్పాటు చేసిన ఘననాథుడి మండపాన్ని సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఎంపీ వద్దిరాజును వారు ఆహ్వానించారు.

## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు విక్రమ్ రెడ్డి - హిమజారెడ్డిలను ఆశీర్వదించారు.వీరంరెడ్డి రామకృష్ణారెడ్డి-సారిక దంపతుల కుమార్తె హిమజారెడ్డి పెళ్లి భీరెడ్డి విజయభాస్కరరెడ్డి-ఉమారాణి దంపతుల కుమారుడు విక్రమ్ రెడ్డితో ఈనెల 14వతేదీన విజయవాడ ఏనికేపాడులోని 24కే గోల్డెన్ ఈవెంట్స్ కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది.ఖమ్మం వైరా రోడ్డులో ఉన్న ఏస్.ఆర్.గార్డెన్స్ ఫంక్షన్ హాలులో శుక్రవారం విందు ఏర్పాటు చేయగా ఎంపీ రవిచంద్ర హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులు విక్రమ్ రెడ్డి -హిమజారెడ్డిలకు ఆశీస్సులు అందజేశారు.వీరి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## బోరు బావుల తవ్వకానికి నిధులు మంజూరు చేసిన ఎంపీ వద్దిరాజు



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం బురహాన్ పురంలో రెండు బోరు బావుల తవ్వకానికి నిధులు మంజూరు చేశారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శీలంశెట్టి వీరభద్రం విజ్ఞప్తి మేరకు 51వ డివిజన్ బురహాన్ పురంలోని శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో, దానికి సమీపాన ఉన్న మరోచోట రెండు బోరు బావుల తవ్వకానికి ఎంపీ రవిచంద్ర నిధులు మంజూరు చేసి శుక్రవారం పసుపు కుంకుమ,పూలుజల్లి పనులు ప్రారంభించారు.



## కోహెడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన హుస్నాబాద్ ఏసిపి సదానందం

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 29 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా కోహెడ మండలం పోలీస్ స్టేషన్ లో హుస్నాబాద్ ఏసిపి సదానందం వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, రిసెప్షన్ వర్టికల్ ను, మరియు రికార్డ్స్, సిబ్బంది యొక్క కిట్టు ఆర్టికల్స్ ను పరిశీలించి, తదుపరి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు మరియు వర్టికల్ వారీగా ఎవరెవరు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు వర్టికల్ వారిగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలి.

పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం, గారు మాట్లాడుతూ ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు, సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు.



## నూతన హైస్కూల్ భవనాలకు శంకుస్థాపన

### సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య!

### నాటి విద్యార్థిగా నేడు ఎమ్మెల్యేగా శంకుస్థాపన చేయడం నాకెంతో సంతోషం: ఎమ్మెల్యే

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఆగస్టు 29 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు నూతనంగా ఒక కోటి నలభై లక్షల నిధులతో తొమ్మిది గదుల నిర్మాణానికి గాను శుక్రవారం ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను సుల్తానాబాద్ లోని ఈ ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థి కావడం గర్వంగా ఉందన్నారు. ఇదే హైస్కూల్ నాటి విద్యార్థిగా ఇప్పుడు ఇదే హైస్కూల్ భవనాలకు శంకుస్థాపన చేయడం, అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. హైస్కూల్, కాలేజ్ ని ఎంత సాధ్యమైతే అంతవరకు అభివృద్ధి చేస్తానని అన్నారు. హైస్కూల్ స్టూడెంట్స్ పై అంతస్తులో ఇప్పుడున్న గదుల వల్ల శబ్ద కాలుష్యం, అసౌకర్యం ఉన్నందున కొత్త తరగతి గదుల భవన సముదాయాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. హైస్కూల్ లో విద్యార్థుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని, క్వాలిఫైడ్, ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ స్కూల్లలోనే పిల్లలను చదివించాలని ఆయన కోరారు. ప్రభుత్వ స్కూళ్లలో మంచి రిజల్ట్స్ వస్తున్నాయని తెలిపారు. ఈ దిశగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలతో హైస్కూల్ ను తీర్చి దిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత మాత్రం స్థానిక ప్రజాప్రతినిధులు, టీచర్ల పైనే ఉందన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త మేళ్లచెర్వును ఎంపీ వద్దిరాజు పరామర్శ



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రమాదవశాత్తు గాయపడిన ప్రముఖ వ్యాపారవేత్త మేళ్లచెర్వు వెంకటేశ్వర రావును పరామర్శించారు.వెంకటేశ్వరరావు గాయపడినట్లు తెలియగానే ఎంపీ రవిచంద్ర శుక్రవారం రాత్రి ఖమ్మం జహీర్ పురాలోని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట బీఆర్ఎస్ నాయకులు తోట వీరభద్రం, తోట రమేష్,వ్యాపారవేత్తలు మహంకాళి రాజశేఖర్, మహంకాళి నగేష్ తదితరులు ఉన్నారు.



## ఎంపీ వద్దిరాజుకు సన్మానం

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం ఈనాడు కార్యాలయం వెనుక వైపు ఉన్న జీఆర్ఆర్ శ్రీనివాసమ్ గేటెడ్ కమ్యూనిటీలో ప్రతిష్ఠించిన బొజ్జ గణపయ్యను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఛత్రపతి శివాజీ మహారాజ్,బాల గంగాధర తిలక్ గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఈ మండపాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఏటా నవరాత్రోత్సవాలు ఘనంగా జరుపుతున్నారు. ఉత్సవ కమిటీ ప్రముఖులు తక్కళ్లపల్లి అశోక్, కృష్ణార్జున రావు,శాంతయ్య, నర్సింహారావు, సత్యనారాయణ, హరీష్ తదితర ప్రముఖులు ఎంపీ వద్దిరాజును శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట సన్నిహితులు తోట వీరభద్రం, మహంకాళి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.